

వివరాలు మెయిన్‌లో

**బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టును వెంటనే ఆపాలి : నెల్లికంటి సత్యం**


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 01 జూన్ , 2025 | పేజీలు : 06


## నాడీ పట్టి సుసిడే తప్ప ..

# గోళీలు బయటనే




### నల్లగొండ వెల్‌నెస్ సెంటర్‌లో రోగులకు అందని మందులు

### పెరిగిన రోగుల సంఖ్య... పాత సంఖ్యతోనే మందులు సరఫరా

### నెలల తడపడి పనిచేయని ఈసీజీ మిషన్... పట్టించుకోని అధికారులు

**ప్రజా పక్షం/నల్లగొండ ప్రతినిధి:** ఇక్కడ వైద్యులు కేవలం నాడి పట్టి చూడడం తప్ప మందు గోలీలు ఇచ్చే పరిస్థితి లేదు.... ఏ జబ్బు కైనా ఫిజీషియన్ వైద్యుడే చూస్తారు గోలీలు రాస్తారు... కానీ వైద్యుడు రాసిన గోలీలు మాత్రం బయట సొంత డబ్బుతో కొనుగోలు చేయాల్సిందే..ఇది అంత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు,జర్నలిస్టులకు ఆరోగ్య పథకం ద్వారా వైద్యం అందించే వెలెనెస్ సెంటర్ లో గత రెండు నెలల నుండి నెలకొన్న పరిస్థితి. నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నడుపుతున్న వెలెనెస్ సెంటర్‌లో జబ్బు పడిన ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు,జర్నలిస్టు రోగులకు నిరాశ మిగులుతుంది. వైద్య కోసం వచ్చే వీరికి ఆసుపత్రిలో డాక్టర్‌కు తమకు వచ్చిన జబ్బులు వివరించినతో డాక్టర్ రోగం నయం కావడానికి మందులు రాస్తున్నారు కానీ గత నెల రోజులు పైగానే రోగులకు సరిపడా మందులు అందించకుండా అరపదడపా వైద్యులు రాసిన గోలీలలో ఒకటో రెండో చేతులు పెట్టి మిగతాయి బయట కొనుక్కోవాలని ఫార్మాసిస్టులు



చేతులో చిట్టి పెట్టి పంపిస్తున్నారు.ప్రస్తుత పరిస్థితులలో వచ్చే బిపి, షుగర్ తో బాధపడే రోగుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది.కనీసం చిన్న,చిన్న రోగాలకు సరిపడే మందులు బయటనే కొనుక్కోవాల్సిన పరిస్థితి రావడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధాప్యంలో ఉన్న రిటైర్డ్ ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు నడిచి నడవలేని స్థితిలో ఉండి వెలెనెస్ సెంటర్‌కు తమ వైద్యం కోసం వచ్చిన వారికి మరింత నిరాశ మిగిలుస్తుంది. ఇందులో కొంతమంది పెన్షన్ లేక ఆర్థికంగా సతమతమవుతూ రోగాలతో బాధపడుతున్న వారు ప్రైవేట్ లో మందులు కొనుగోలు చేయలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇది కేవలం నల్లగొండ జిల్లాలనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అని వెలెనెస్ సెంటర్‌లో నెలలు తరబడి రోగులు మందుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. నల్లగొండ వెలెనెస్ సెంటర్‌కు ప్రతి రోజు సుమారు 200 మంది పైగా వైద్య పరీక్షల కోసం రోగులు వస్తుంటే వారికి సరైన పరీక్షలు మందులు ఇవ్వకపోవడంతో బయట కొనుకోలేక ఆర్థికంగా లేనివారు ఇబ్బందులు పడుతున్నారు. రోగుల సంఖ్య పెరిగినప్పటికీ మందుల సరఫరా పాత సంఖ్య ప్రకారమే రావడంతో మందుల కొరత తీవ్రంగా ఉంటుంది. దీనిపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉన్నట్లయితే ఇలాంటి సమస్య రాకుండా పోయేది. ఇది ఇలా ఉంటే ఎండాకాలంలో ఛాతిలో నొప్పుతో వచ్చిన రోగులకు ఈసీజీ తీసుకోవాలని డాక్టర్ రెఫర్ చేస్తే అక్కడ ఉన్న ఈసీజీ మెషిన్ సైతం కూడా పనిచేయడం లేదు. ఈసీజీ మిషన్‌లో వచ్చిన చిన చిన సమస్యలు వచ్చిన మిషన్‌ను మరమ్మతు చేయడానికి కూడా నెలలు పడుతున్నాయి. దీంతో ఈసీజీ చేయించుకోవడానికి కూడా బయటనే చేయించుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది.వెలెనెస్ సెంటర్ కు వచ్చే రోగులకు సరిపడా మందులు అందుబాటులో ఉంచి వారికి సరైన సమయంలో మందులు అందిస్తారని ఆశిద్దాం.

## రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వం

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు

### 4న మండల మహాసభను జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్రంలో మూడవ సారి అధికారం చేపట్టిన ఎన్‌డీఏ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు శనివారం అన్నారు. సీపీఐ గత వంద సంవత్సరాల నుంచి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. వంద సంవత్సరాల శత జయంతి ఉత్సవాలను సంవత్సరం పొడుగునా జరుపుకుంటూ ఉత్సవాలను ఘనగా నిర్వహిస్తున్నామన్నారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలను అరికట్టడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పేద ప్రజల సమస్యలను విస్మరించి రైతు వ్యతిరేక చట్టాలను, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్పోరేట్ సంస్థలకు అనుకూలంగా చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయ్నారు. చట్టాల మీద రైతులను, కార్మికులను సమీకరించి సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మానిఫెస్టోలో పెట్టిన అన్ని హామీలను అమలు చేయాలని, రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. అందులో భాగంగా మిర్యాలగూడ సీపీఐ పార్టీ పదవ మండల మహాసభ వచ్చే నెల 4న యాద్గార్‌పల్లి ఎస్ఎన్‌డీ గార్డెన్స్ ఫంక్షన్‌హాల్‌లో జరుగుతుందని. ఈ మండల మహాసభకు ఎమ్మెల్సీ, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరుకానున్నందున నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి ఎండి.సయీాద్, నాయకులు జిల్లా కనకయ్య, అంజనపల్లి రామలింగం, గువ్వల అంజయ్య, వల్లంపట్ల వెంకన్న, లింగంపల్లి సైదమ్మ, ఎస్‌కె.షమీమ్, గౌస్, శ్రీను, మిడతపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మారిన సిఎం బహిరంగ సభాస్థలం

### తిర్మలాపురంలో స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ హనుమంతరావు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** జూన్ 6న తుర్కపల్లి మండలం వాసాలమర్రికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నారన్న విషయం తెలిసిందే. వాసాలమర్రి గ్రామంలోని సీఎం బహిరంగ సభ స్థలాన్ని రెండు రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. కాగా నేడు శనివారం జిల్లా కలెక్టర్ అధికార బృందంతో తిర్మలాపురం గ్రామంలో మరో మారు సభ స్థలాన్ని పరిశీలించి, ఖరారు చేసినట్లు సమాచారం తెలిపారు.వాసాలమర్రి లో సభకు అనూకూలంగా స్థలం లేకపోవడం, మిగతా కారణాల కారణంగా తిర్మలాపురం అంజన్న గట్టు వద్ద సుమారు 15 ఎకరాల స్థలాన్ని ఖరారు చేసినట్లు తెలిపారు. సభా స్థలాన్ని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో పరిశీలించారు.



## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూజా సామాగ్రి దుకాణం దగ్ధం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆయుర్వేధిక్ పూజసామాగ్రి దగ్ధమైన సంఘటన శనివారం సూర్యాపేట పట్టణంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని పూల సెంటర్ వద్ద తేడ్ల పాండయ్య అయుర్వేదిక్ దుకాణ యాజమాని తెడ్ల పాండు ప్రవీణ్ రోజు లాగానే శుక్రవారం దుకాణంలో లావాదేవిలు చూసుకుని దుకాణాన్ని బంద్ చేసి వెళ్లారు. శనివారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్కూట్‌తో దుకాణమంతా పూర్తిగా దగ్ధమైందని తెలిపారు. షాపులోని సామాగ్రి, ఇతర వస్తువులు కాలి బూడిదయ్యాయని, ఫైర్ ఇంజన్ సహాయంతో ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు.

## దేశానికి ఉగ్రవాదం అత్యంత ప్రమాదకరం



**ప్రజాపక్షం/చండూరు:** దేశానికి ఉగ్రవారం అత్యంత ప్రమాదకరమని దానిని ఉతముట్టించేందకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ను స్వాగతిస్తూ అన్ని వర్గాలు సంపూర్ణ మద్దతును తెలియజేశాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సింధూర్ లో వీరోచిత పోరాటం చేసిన భారత సైన్యానికి మద్దుతుగా చండూరులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి హాజరై తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక హైస్కూల్ నుండి చండూరులో పట్టణంలో జాతీయ జెండాను చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం , అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్ , సీనియర్ నాయకులు మేకల దర్శన్‌రెడ్డి , జిల్లా నాయకులు భూతరాజు శ్రీహరి , అన్నెపర్తి యాదగిరి , పిన్నింటి నరేందర్‌రెడ్డి , సముద్రాల వెంకన్న , బొబ్బల వెంకట్రాంరెడ్డి , పేర్ల గణేష్ పాల్గొన్నారు.

## రైతులకు కొనుగోలు రశీదులు అందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విత్తనాల, ఎరువుల దుకాణాదారులు తప్పకుండా కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా రశీదులు అందించాలని ఇంటర్నల్ స్క్వేర్ టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ వై.గిరిప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని కిసాన్ సీడ్స్, రైతు మిత్ర సీడ్స్, పట్టణంలోని విత్తన దుకాణాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు దుకాణాల్లో ధరల పట్టికను, స్టాక్ బోర్డులు, స్టాక్ రిజిస్టర్లు అన్ని విధిగా నిర్వహించాలన్నారు. ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా రశీదులు అందించాలన్నారు. ఇన్‌చార్జి ఏడీఏ సైదానాయక్ ఉన్నారు.



## పొగాకు నిరోధక అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/యాదాద్రి :** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సును కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి మరియు ఇంచార్జి అధ్యక్షులు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ముక్తిదా మాట్లాడుతూ అందరూ ముఖ్యంగా యువత పొగత్రాగుడుకు బానిసలు కాకూడదని, వారి శక్తి, విజ్ఞానం దేశ సంపదని, సరదాగా అలవాటు చేసుకుంటే అది ఒక వ్యసనం లాగ మారి ప్రాణాన్ని, జీవితాన్ని ఛిద్రం చేస్తుందని తెలిపి బహిర్గత ధూమపానం నిషేధింపబడిందని, దీనిని అతిక్రమిస్తే రాజ్యాంగం ప్రకారం స్వేచ్ఛా హక్కును కాలరాయటమే అని, పొగాకును అందరు విడనాడాలని దీనిని మాన్పించటంలో అందరు కృషి చేయాలని తెలిపారు. అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ , ఇంచార్జి కార్యదర్శి ఎన్.శ్యామసుందర్ మాట్లాడుతూ పొగ త్రాగటం ఒక మానసిక రుగ్మతని, దీనిని మాని వేయాలంటే తమకు తామే కౌన్సిలింగ్ చేసుకొని పొగ త్రాగే అలవాటు స్వయంగా మానుకోవాలని, పొగ త్రాగుట వలన అనారోగ్యం పాలై తద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని జీవితమే నష్ట పోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యాక్రమంలో న్యాయ మూర్తులు పొగాకు నిర్మూలనకై అవగాహన ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించి, కార్యాక్రమములో పాల్గొన్న పారా లీగల్ వాలంటీర్లకు తగిన ప్రచారం కోసం అందచేశారు. ఈ కార్యాక్రమములో భువనగిరి కోర్ట్ సిబ్బంది, పోలీస్ కానిస్టేబుల్స్ , కక్షిదారులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులను బహిష్కరించండి



**ప్రజాపక్షం/కోదాడ:** పొగాకు ఉత్పత్తులను బహిష్కరించాలని సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కోదాడ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కార్మికులకు, మండల లీగల్ సర్వీస్ కమిటి ఆధ్వర్యంలో లీగల్ ఆవేర్‌నేస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ కార్మికులు తమ పనిలో, ఇంటిలో పొగాకు ఉత్పత్తుల వాడకం చేయకూడదని, పొగాకు ఉత్పత్తులలో నికోటిస్ వల్ల ఆరోగ్యం క్షిణిస్తోందని, క్షణిత తృప్తి ఉంటుందని, తర్వాత క్యాన్సర్, కాలేయ సమస్యలతో పేగు, నోటిపూత, బిపి, షుగర్, కిడ్ని ఇతర అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. పొగాకు ఉత్పత్తుల అమ్మకాలు నిషేదించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. పొగాకు ఉత్పత్తులలోని రసాయనాలు కనిపించని మహమ్మారి లా మనిషిని దహించి వేస్తాయన్నారు. పొగాకు ఉత్పత్తుల నియంత్రణ కోసం చట్టాలున్నాయని, వాటి ద్వారా శిక్షలు వుంటాయని అన్నారు. అలాగే మున్సిపల్ కార్మికులతో పొగాకు, సిగిరెట్లు వాడబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, సెకండ్ క్లాస్ మెజిస్టేట్ సిహెచ్ సత్యానారాయణ, రామిశెట్టి రామకృష్ణ, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, ఈదుల కృష్ణయ్య, నాళం రాజన్న, కొడురి వెంకటేశ్వరరావు, సామ నవీన్, హుస్సేన్, మందా వెంకటేశ్వర్లు, హేమలత, దండపాని, మున్సిపల్ మేనేజర్ రాబిన్ పాల్గొన్నారు.

## రైతు ప్రయోజనాల కోసం సహకార సంఘాలు కృషి



**ప్రజాపక్షం/కోదాడ:** సహకార సంఘాల బలోపేతమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం కోదాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ సహకార సంవత్సరం సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత దేశంలో ఎనిమిది లక్షల సహకార సంఘాలు ఉన్నాయని, రైతుల సహకార సంఘాల ద్వారా లబ్ధిపొంది వ్యవసాయాన్ని పండుగలా చేస్తున్నారని అన్నారు. ఏరువాక నుండి ధాన్యం విక్రయించే వరకు అన్ని దశల్లో సహకార సంఘాలు రైతులకు అండగా ఉంటున్నాయని అన్నారు. లక్షల రూపాయల దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు, వ్యవసాయ పనిముట్లు యంత్ర పరికరాలు, ఎరువులు విత్తనాలు అందిస్తూ రైతుల బాగోగుల్లో భాగస్వామ్యమైయిందన్నారు. కోదాడ సోసైటీ అభివృద్దికి చైర్మన్ శ్రీనివాసరెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిటర్ పద్మజ, కోదాడ మాజీ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పార సీతయ్య, చింతలపాటి శ్రీనివాస్, తోట జ్యోతి శ్రీనివాస్, వైస్ చైర్మన్ నరేష్, శ్రీరామ్, శెట్టి వెంకటేశ్వర్లు, రమాదేవి, పార్వతి, ప్రభాకర్‌రావు, వెంకటయ్య, బాబు, శ్రీనివాసరావు, సీతరామయ్య, చంద్రమౌళి, రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వం పంపిణి చేసిన పాఠ్యపుస్తకాలను శనివారం మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు ఆధ్వర్యంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల, కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలలకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు తెరిచిన మొదటి రోజు ఆయా పాఠశాలల్లో విద్యార్థులు పాఠ్య పుస్తకాలు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి దేవనబోయిన లింగయ్య, మోడల్ స్కూల్ పిఈటి మహేష్, కేజిబివి ఉపాధ్యాయులు కవిత, ఎంఐఎస్ నరేష్, బసవలింగం, ముత్తయ్య, చంద్రకళ, గోపయ్య, బాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## అమరులు లేకుంటే ఆశయాలు నెరవేరేవి కావు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** అమరులు లేకుంటే ప్రజల ఆశయాలు నెరవేరేవి కావని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి సంవత్సరం జూన్ 2న సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం,కామ్రేడ్ చింతలపూడి రాములు వర్థంతి,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారు చేసిన సేవలను కొనియాడుకోవడం మన బాధ్యత అన్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు అమరుల ఆశయాలు నెరవేర్చడంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు,హుజూర్‌నగర్ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని రైతుసంఘం రాష్ట్ర నాయకులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండల వ్యవసాయాధికారిణి స్వర్ణకు రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు ఇస్తున్న జీలుగుల ధర ఎక్కువగా ఉందని వాటి ధరలను తగ్గిస్తూ రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,పురుగులమందులు సబ్సిడిపై అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పిఎసిఎస్ డైరెక్టర్లు దుగ్గి బ్రహ్మం,దేవరం మల్లీశ్వరీ,రైతు సంఘం నాయకులు దేవరం కిరణ్‌రెడ్డి,బోనాల నర్సిరెడ్డి,పింగళ్ళ రవీందర్‌రెడ్డి,దేవరం సతీష్ రెడ్డి,నవీన్ రెడ్డి,దేవరం పురుషోత్తం రెడ్డి,దొంతిరెడ్డి శంభిరెడ్డి,వట్టికూటి నాగేశ్వరరావు,రేపాకుల వెంకన్న,వడ్రానపు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు తప్పవు

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు తప్పవని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. శనివారం జిల్లా ఎస్‌పి అదేశాల మేరకు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మైనర్ల డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, త్రిబుల్ డ్రైవ్ చేస్తు పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులకు, వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, మద్యంతాగి వాహనాలు నడిపితే, రాంగ్ సైడ్ డ్రైవింగ్, హెల్మెంట్, కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించపోవడం వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మైనర్ల తల్లిదండ్రులు, వాహనదారులు పాల్గొన్నారు.



## సిపిఐ పట్టణ ప్రధాన కార్యదర్శిగా మల్లారెడ్డి



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి జరిగిన శాఖ సిపిఐ మహాసభలలో పల్లె మల్లారెడ్డిని సంస్థాన్ నారాయణపురం పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. సహాయ కార్యదర్శులుగా సింగపంగ మల్లయ్య, పందుల యాదగిరి, 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం పని చేస్తానని తెలిపారు.

## ఎరుకల వెంటకయ్య విగ్రహం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/డిండి:** డిండి మండలంలోని దేవత్‌పల్లి తండా గ్రామానికి చెందిన ఎరుకలి వెంకటయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం వెంకటయ్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ముఖ్యఅతిధిగా హాజరై, వెంకటయ్య విగ్రహాన్ని ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ఆవిష్కరించి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రూ. 50వేలు విరాళం



**ప్రజాపక్షం/డిండి;** దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్ అన్నారు. శనివారం ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అభయాంజనేయ స్వామి ఆలయానికి నిర్మాణ నిమిత్తం వడ్త్య రమేష్‌నాయక్ ఆలయ కమిటి సభ్యులకు రూ. 50,516ల ను విరాళంగా అందజేశారు. ఆలయ కమిటి సభ్యులు రమేష్‌నాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/ ఉండవెల్లి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అల్లంపూర్ తహసీల్దార్ మంజుల ఒక ప్రకటన తెలిపారు. జూన్ రెండున సోమవారం ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం అన్ని శాఖల అధికారులతో సమన్వయంగా ఆవిర్భవ ఉత్సవాలను నిర్వహించాలని వారు తెలిపారు. విద్యార్థుల తో పాటు అధికారులు పోలీస్ శాఖ భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## రైతులు నూతన శాస్త్రీయ పద్ధతులను అలవరుచుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులు వ్యవసాయరంగంలో నూతన శాస్త్రీయ పద్ధతులు అలవరుచుకోని అధిక దిగుబడులు సాధించాలని కేవీకే గడ్డిపల్లి సస్య రక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్‌తోపాటు పలువురు శాస్త్రవేత్తలు అన్నారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శాస్త్రవేత్తలు పాల్గొని మాట్లాడుతూ వానాకాలం సీజన్‌లో అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలను ఎంచుకోవాలని, ఎరువుల యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతి పరిజ్ఞానం, యాంత్రీకరణ, భూసార పరీక్షలు, డ్రోన్ వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. నేరుగా విత్తే పద్ధతిని రైతులు అలవరుచుకోవాలని ఒకే పంటను కాకుండా పంట మార్పిడి విధానాన్ని అలవరుచుకోవాలని అన్నారు. అదేవిధంగా పండ్ల మొక్కలు, కూరగాయాలు, పట్టు పరిశ్రమ, పెరిటికోళ్లు, పశువుల, చేపల పెంపకం వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. రైతులు రసాయనీక ఎరువులతో కాకుండా సేంద్రీయ వ్యవసాయం చేపట్టి అధిక దిగుబడులు సాధించాలన్నారు. కార్యక్రమంలో రామకృష్ణమూర్తి, యామిని, షఫి, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆధునిక నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/భూధాన్ పోచంపల్లి :** ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక నాణ్యమైన విద్య అందిస్తున్నందున విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అందరి సమన్వయంతో పని చేయాలని మండల పరిషత్ ప్రత్యేక అధికారి శ్రీరమణి కోరారు.కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కాబోతున్న సందర్భంగాప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి బడి ఈడు పిల్లలు(616)బడులోనే ఉండడానికి, ప్రభుత్వ బడులలో నాణ్యమైన ఆధునిక విద్యను అందిస్తున్నామని తెలియజేయడానికి ఉద్దేశించినఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. జూన్ 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాల అమలు పరుచుట విషయమై ఆమె, ఎంపీడీవో ఆర్ భాస్కర్ అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహిం చారు. పోచంపల్లి మండలంలో 21 గ్రామాలలో కలెక్టర్ మంజూరు చేసిన 450 వరకు ఇండ్లను అతి త్వరలోనే శాసనసభ్యులుచే ప్రారంభోత్సవం చేయిస్తామని, అందుకోసమై లబ్ధిదారులు వారి వారి ఇండ్ల స్థలాలను కంప చెట్లు పాతగో డలు లేకుండా చదును చేసుకుని, బాగు చేసుకొని ప్రారంభోత్సవానికి సన్నద్ధం కావాలని ఇందిరమ్మ కమిటీలను సమన్వయం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు అందరికీ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మండల వైద్యాధికారి శ్రీవాణి, మండల పంచాయతీ అధికారి మండల విద్యాధికారి, పిఆర్, హౌసింగ్ ఇంజనీరు పాల్గొన్నారు.

## నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా సాగునీరందించాలి

**ప్రజాపక్షం/గుండాల;** నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా గుండాల మండలానికి సాగు నీరు అందించడంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయిందని బిఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం సెక్రటరీ జనరల్ అన్నే పర్తి బిక్షం అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవాబ్ పేట రిజర్వాయర్ ద్వారా మండల రైతులకు సాగు నీరు అందిస్తామని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మాటలు చెప్పి నేటికి చుక్క నీరు కూడా ఇవ్వలేదని, వానాకాలం ప్రారంభం కావడంతో రైతులు నారుమడి దున్నుతున్నారని ఈ సారైనా రైతులకు రిజర్వాయర్ నుండి నీరు అందించాలని, దీంతో పాటు రిజర్వాయర్ కాల్వల మరమత్తులకు రూ. 160 కోట్లు మంజూరు అయినట్లు ప్రస్తుత ఎంఎల్ఏ చెప్పినప్పటికి సంవత్సర కాలం గడుస్తున్నా నేటికి కాలువల్లో తట్టెడు మట్టిని కూడా తీయలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫోటోలకు ఫోజులు ఇవ్వడానికే తప్ప పనులు జరిపించడంలో ముందుకు రావడం లేదని అన్నారు. ఇప్పటికైన నవాబ్ పేట రిజర్వాయర్ నుండి మండలానికి సాగు నీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదహారు నెలలు అయిన నేటికి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ముఖ్యంగా రైతు బంధు జాడ లేదని, రైతు రుణమాఫీ నేటికి కొందరికే అందిందని పూర్తి స్థాయిలో రైతులకు రైతు రుణమాఫీ చేసి, రైతులను మోసం చేసిందని, రైతులకు ఇస్తానన్న బోనస్ బోగస్ గా మిగిలిందని విమర్శించారు.

## అమూల్య ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్సీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా అమూల్య ఆసుపత్రిని శనివారం ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్ ప్రారంభించి మాట్లాడారు. వైద్యాన్ని ఆర్థిక కోణంలో చూడకుండా సేవా దృక్పదంతో చూడాలన్నారు. వైద్య వృత్తి దైవంతో సమానమని పేదవారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, ఇలియాస్, సాజిద్‌ఖాన్, మదార్, షేక్ అన్వర్, ఆసుపత్రి డైరెక్టర్ పద్మావతి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగవాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేశామని సీడీపీవో రేఖల మమత తెలిపారు. శనివారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడి టీచర్లకు ప్రీ ఎడ్యుకేషన్ మెటిరీయల్ యూ ట్యూబ్ బోధన పరికరాలు, రౌండ్ టేండ్, ప్లే మ్యాట్లు, బుక్ సెల్ఫ్‌లు అందించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్‌వాడిల్లో గత విద్యా సంవత్సరం నుంచి సుమారు 70 అంగన్‌వాడిలకు మెటిరీయల్స్ రాగా ప్రస్తుతం 139 అంగన్‌వాడిలకు మెటిరియల్స్ వచ్చిందన్నారు. జూన్2 నుంచి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ సమర్థవంతంగా బోధించేందుకు టీచర్లకు సెక్టార్ వారిగా శిక్షణ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా ఐసీడీఎస్ పరిధిలో వాత్సల్య పథకం కింద పది మందికి అవకాశం ఉందని దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధిక, పద్మ, జేఏ రాములు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో పని చేసే అవకాశం కలగడం గర్వకారణం




**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** పోలీస్ శాఖలో పనిచేయుటకు అవకాశం కలిగి ప్రజలకు సేవ చేయడం ఎంతో గర్వకారణం అని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో దాదాపు 40 సంవత్సరాల కాలం పాటు విధులు నిర్వర్తిస్తూ శనివారం పదవి విరమణ పొందుతున్న పోలీసు అధికారులు ఎస్ఐ ఎండి ఖాసీం, ఎఎస్ఐలు కె.నరసింహ రెడ్డి, పిశేఖర్‌లను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి వారిని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయమన్నారు. మీ యొక్క సేవలు, అనుభవాలు పోలీస్ శాఖకు చాలా అవసరం ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వల్ల కలిగే ప్రమాదాలు పై అవగాహన పెంచాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కామినేని మెడికల్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో పానగలు ప్రజలకు అవగాహన కార్యక్రమం,ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి డాక్టర్ మారుతి శర్మ మాట్లాడుతూ పొగాకు వల్ల కలిగే ప్రమాదాలు గురించి ప్రజలకు అవగాహన పెంచాలన్నారు.గొంతు క్యాన్సర్ గుండె జబ్బులు. ఊపిరితిత్తులు క్షయ వ్యాధి బ్రెయిన్ స్ట్రోక్ వంటి వ్యాధుల బారిన పడకుండా పొగాకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రొఫసర్ డాక్టర్ రత్న బాలరాజ్,డాక్టర్ సాయినాథ్ రెడ్డి,హెల్త్ అసిస్టెంట్,బద్దం నగేష్,వర్షిత్ రెడ్డి,శశిధర్ రెడ్డి,జోషి అయ్యప్పలు పాల్గొన్నారు.



# పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం..

**- సిపి సునిల్‌దత్**



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఉద్యోగ విరమణ పొందిన కుటుంబాలకు పోలీసుశాఖ అన్నివిధాల అండగా ఉంటుందని పోలీసు కమిషనర్ సునిల్‌దత్ అన్నారు. శనివారం స్థానిక సిపి కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత విరమణ పొందిన వారికి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బాధ్యతల నుంచి విరమణ సహజమని మనోధైర్యంతో శేషజీవితం కుటుంబసభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. విధినిర్వహణలో పోలీసుశాఖకు అందించిన సేవలను ఆయన కొనియాడారు. వారికి తోడ్పాటునందిన కుటుంబసభ్యులను అభినందించారు. భవిష్యతులో ఎటువంటి సహాయ సహకారాలకైనా పోలీసు అధికారులు అందుబాటులో ఉంటారని వారి సేవలు వినియోగించుకోవచ్చని మనోధైర్యన్నిచ్చారు. విరమణ పొందిన వారిలో మధిర రూరల్, ఎర్రుపాలెం పోలీసు స్టేషన్‌ల ఏఎస్సైలు ఎ రామకృష్ణరెడ్డి, డి. గోపాలరావు, ఆర్మీరిజర్వుడ్ ఎస్సై జే రమేష్, హోంగార్డు కె.వెంకటేశ్వర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు, ఏఆర్ ఏసిపి సునీల్‌సింగ్, ఆర్‌ఐ కామరాజు, సురేష్, పోలీసు అసోసియేషన్ ఇన్‌చార్జి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హోంగార్డు సంక్షేమ సంఘం ఉపాధ్యాక్షుడు ఇ వెంకటేశ్వర్లు, కోశాధికారి నీరజ, జాయింట్ సెక్రటరి డి.రామకృష్ణ, సిహెచ్ నాగరాజు, డి రవిబాబు, ఉద్యోగ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు బత్తినేని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల కేంద్రం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు బత్తినేని చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ఆదివారం వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల ఆదివారం నిర్వహించే ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్ సాధారణ వ్యాధులపై వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ జనరల్ వైద్యులు టి.పవన్‌కుమార్, డి. సాయికుమార్, ఎస్ లావణ్యలు వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులకు రూ.100కే నెలకు సరిపడా మందులు పంపిణీ చేయటం జరుగుతుందని, ఈ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సహకార సంఘం నూతన కార్యదర్శిగా ఏలూరి

**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం సహకార సంఘం కార్యదర్శిగా ఏలూరి ఆనందరావు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన సహకార సంఘం కార్యదర్శి మందపాటి శ్రీనివాస్‌రెడ్డి బదిలీపై వేంసూరు మండలం మర్లపాడు సహకార సంఘం కార్యదర్శిగా బదిలీ అయ్యారు. అదే శాఖలో సీనియర్ కార్యదర్శిగా పనిచేస్తున్న ఏలూరి ఆనందరావు తిరుమలాయపాలెం సహకార సంఘం కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. బదిలీపై వెళ్తున్న మందపాటి శ్రీనివాస్‌రెడ్డిని సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాలకృష్ణ శాలువా, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు ఐదు సంవత్సరాల పాటు తిరుమలాయపాలెం సొసైటీ కార్యదర్శిగా పనిచేసిన మందపాటి శ్రీనివాస్‌రెడ్డి కష్టాల్లో ఉన్న తిరుమలాయపాలెం సహకార సంఘం సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు. కేవలం రూ.45లక్షలు నికర లాభంతో ఉన్న తిరుమలాయపాలెం సహకార సంఘాన్ని సుమారు రూ.1.50కోట్లు నికర లాభం వచ్చే విధంగా కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చావకుమారిరాజు, డైరెక్టర్లు కమ్మకోమటి నాగేశ్వరరావు, ఎడ్లపల్లి నవీన్, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ సౌజన్య, సూపర్వైజర్ భరత్, సీనియర్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, సహకార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డెంగీ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. శనివారం ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ అభిషేక్ అగస్త్య డెంగ్యూ వ్యాధిపై ఆరోగ్య శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు, గత సంవత్సర అనుభవాలు, ప్రస్తుతం అమలు చేయాల్సిన ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో గతేడాది 69 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని ఆయన తెలిపారు. ముందస్తు అవగాహన కార్యక్రమాలు, ప్రజల్లో చైతన్యం కలిగించడం, హాట్ స్పాట్‌గా గుర్తించిన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవడం వల్ల గతేడాది కేసుల సంఖ్య గణనీయంగా తగ్గించినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది కూడా గత అనుభవాల ఆధారంగా మరిన్ని మెరుగైన చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. గతేడాది కేసులు నమోదైన డివిజన్లను హాట్ స్పాట్‌లుగా గుర్తించి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయా ప్రాంతాల్లో క్రిమి సంహారక పిచికారి, ఫాగింగ్, బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ వంటివి ఉపయోగించాలన్నారు. డివాటరింగ్, యాంటీ లార్వా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటికి వెళ్లి డెంగ్యూ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వినతి



**ప్రజాపక్షం/వైరా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కిన్నెరసానిలో ఆదివాసి ట్రైనింగ్ మీటింగ్‌లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టివిక్రమార్కని కలిసిన మీటర్ రీడింగ్ కార్మికులు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2000 మంది విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యల గురించి ఉప ముఖ్యమంత్రి భట్టివిక్ర మార్కకు వినతిపత్రం అందజేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క స్పందించి మీ సమస్యను పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వర్ల, యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎడెల్లి వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ అభివృద్ధికి అందించిన సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సంస్థ అభివృద్ధికి పదవి విరమణ పొందుతున్న వారు అందించిన సేవలు మరువలేనివని టిజిఎస్ ఆర్టిసి ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ తెలిపారు. భద్రాచలం డిపో మేనేజర్‌గా, కరీంనగర్, వరంగల్, ఖమ్మం ఎటిఎం కార్గోగా విధులు నిర్వహిస్తూ రామారావు, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్)గా విధులు నిర్వహిస్తున్న వీరన్న పదవి విరమణ పొందారు.ఈ సందర్భంగా శనివారం ఖమ్మం రీజినల్ ఆఫీస్‌లో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎం సరిరామ్ మాట్లాడుతూ సంస్థకు వారు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. సంస్థ అభివృద్ధికి వారు చేసిన కృషి ఎనలేనిదన్నారు. పదవి విరమణ పొందుతున్న వారు కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి శేష జీవితం గడపాలని ఆకాంక్షించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో మేనేజర్ దినేష్‌కుమార్, పర్సనల్ ఆఫీసర్ రామకృష్ణ, అకౌంట్ ఆఫీసర్ బాలస్వామి, అసిస్టెంట్ మేనేజర్లు, రీజినల్ ఆఫీస్ సిబ్బంది, కార్గో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎంఎల్ఎస్ పాయింట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్ల నుండి రేషన్ షాపులకు, విద్యా సంస్థలకు, అంగన్ వాడీ కేంద్రాలకు, గురుకులాలకు సకాలంలో బియ్యం సరఫరా పూర్తి చేయాలన్నారు. రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసంబద్ధమైన సర్దుబాటు నియమాలు మార్చాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేవిధంగా సర్దుబాటు ఉత్తర్వులు ఉండాలని, అసంబద్ధమైన రేషనలైజేషన్ నిబంధనలను మార్చాలని కోరుతూ పిఆర్‌టియు టిఎస్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణకు శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వైవి మాట్లాడుతూ 60 మంది పిల్లల వరకు ఇద్దరు టీచర్లు అని నిబంధనలు విధించడం పూర్తిగా అసమాజసం అన్నారు. 30 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లు, 60 మంది విద్యార్థులకు నలుగురు టీచర్లు ప్రాథమిక పాఠశాలలో ఉండాలని అప్పుడే ఉన్నత పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించ వచ్చునని తెలిపారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఉండాలని తెలిపారు. ఈనెల ఆరు నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమానికి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని ఆ తర్వాత ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ఆయన కోరారు. సర్దుబాటు ఉత్తర్వుల్లో కూడా మార్పులు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయ్‌అమృత్‌కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాయల నర్సింహారావు, వెంకటరమణ, లింగం సతీష్ పాల్గొన్నారు.

# నిబద్ధత గల కమ్యూనిస్టు బాలస్వామి



**ప్రజాపక్షం/చింతకాని :** నిబద్ధత గల కమ్యూనిస్టు నారపోగు బాలస్వామి అని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి , కొండపర్తి గోవిందరావు పేర్కొన్నారు. శనివారం కొదుమూరు మాజీ సర్పంచ్ నారపోగు బాలస్వామి 3వ వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ కొదుమూరు అభివృద్ధిలో బాలస్వామి పాత్ర మరువలేనిదన్నారు. గ్రామంలో పార్టీ పటిష్టతకు బాలస్వామి కృషి ఎనలేనిదన్నారు. కొదుమూరు గ్రామం ఉన్నంత కాలం బాలస్వామి అభివృద్ధి కనిపిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎనలేని పోరాటాలు చేసేవాడన్నారు. నేటి యువత బాలస్వామి ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు, రైతుసంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపుడి రవి, మాజీ సర్పంచ్‌లు పాతూరి లక్ష్మి వెంకటేశ్వర్లు, నక్కనబోయిన సుజాత కృష్ణ, మాజీ ఎంపీటీసీ నారపోగు హేమ నాగార్జున, పార్టీ శాఖా కార్యదర్శి చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు నక్కనబోయినశ్రీను, నీరుడు గోవిందరావు, మాజీ ఉపసర్పంచ్ అనుబోతు వీరబాబు, నాయకులు అనుబోతు భాస్కర్,నారపోగు శ్రీను, చిన్నప్ప, వసంతరావు, జయరాజు, బిక్షం, తదితరలు పాల్గొన్నారు.

# టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌ను కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/ తల్లాడ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో కేటిపిఎస్ గెస్ట్‌హౌస్ నందు తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్‌ని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై, పార్టీ స్థితి గతులు, భవిష్యత్ కార్యచరణపై చర్చించటం జరిగిందని, బొమ్మ మహేష్ కుమార్ పార్టీ బలోపేతానికి పలు సూచనలు చేసినట్లు ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్.జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీడ్ పత్తి రైతుల శ్రమ దోపిడీని అరికట్టాలి



**ప్రజాపక్షం/ జోగులాంబ గద్వాల ప్రతినిధిః** జిల్లాలో సీడ్ పత్తి రైతుల పై జరుగుతున్న దోపిడీని అరికట్టాలని విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచి ఫెయిల్ అయిన విత్తనాలను రీశాంపిల్ పెట్టాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ రైతులు పెద్ద ఎత్తున రోడ్డు పై బైఠాయించి మోకాల నిరసన చేపట్టగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కొంత ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఒకరు పెట్రోల్ పోసుకునే ప్రయత్నం చేయగా పోలీసులు, రైతులు వారించారు. అనంతరం పలు డిమాండ్లతో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ నారాయణకు వినతి పత్రం సమర్పించి జిల్లాలో జరుగుతున్న మోసాల పై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా సాగు చేస్తున్న సీడ్ పత్తి రైతులు సీడ్ కంపెనీలు, ఆర్గనైజర్ల ద్వారా అనేక రకాలుగా మోసపోతున్నారని, విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచకుండా రైతులను నిండా ముంచుతున్నారని, ఆర్గనైజర్ల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కంపెనీలు ఇచ్చే వాస్తవ ప్రయోజనాలను రైతులకు అందించకుండా మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు దోపిడీ చేయడమే కాక రైతులకు అడ్వాన్సు పరంగా ఇచ్చే పెట్టుబడిని బాకీల ప్రకారం లెక్క కట్టి వడ్డీలు వసూలు చేయడంతో పాటు రైతుల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకుంటున్నారని తెలిపారు. విత్తన పత్తి ప్యాకెట్ పై రేట్లు పెంచడంలో, కంపెనీ, ఆర్గనైజర్ల ద్వారా జిల్లా కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. సకాలంలో రైతులకు మార్కెట్ రేట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి, వెంకట్రాములు, జమ్మన్న, గద్వాల, గట్టు, ధరూర్, మల్దకల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, విష్ణు, అలంపూరు నియోజకవర్గ కన్వీనర్ నాగేష్ యాదవ్, వీరేష్, వీరితో పాటు ఆయా మండలాల ఉపాధ్యక్షులు నజుముల్లా, ప్రేమ్ రాజ్, దయాకర్, ఆంజనేయులు మునెప్ప, మండల కార్యదర్శులు కృష్ణ, రాము, నాయకులు చిన్న రాములు, ఆశన్న జమ్మన్న, కార్తీక్ నగరాజు , ఆయా గ్రామాల రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తారుమారైన గర్భిణి రిపోర్టులపై విచారణ

ప్రజాపక్షం కథనానికి స్పందన



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** 6 నెలల గర్భిణికి స్కానింగ్ చేసి తొమ్మిది నెలల గర్భిణీకి సంబంధించిన రిపోర్టులు అందించిన ఆల్ఫా స్కానింగ్ సెంటర్ నిర్వాకంపై శుక్రవారం ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురించిన కథనానికి జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. గర్భిణీ రిపోర్టుల తారుమారు విషయంపై విచారణ చేపట్టేందుకు శనివారం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ సీతారాం ఆల్ఫా స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేసి, రేడియాలజిస్ట్ రాకేష్ ను ఘటనపై వివరణ కోరారు. రిపోర్టులు ఎందుకు మారాయని ప్రశ్నించారు. రిఫరెన్స్ చేసిన గైనకాలజిస్ట్ తో ఎందుకు సంప్రదించలేదని ప్రశ్నించారు. అనుమతులకు విరుద్ధంగా మరోమారు నడిచినట్లయితే కఠిన చర్యలుంటాయని, మరోమారు ఇటువంటి ఘటనలు పునరావృత్తం అయితే ఆల్ఫా స్కానింగ్ సెంటర్ ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ధరల పట్టిక లేకపోవడం, వచ్చిన రోగులకు, కనీస సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆల్ఫా స్కానింగ్ సెంటర్ నిర్వాహకులపై మండిపడ్డారు. ఈ సంఘటనలో గైనకాలజిస్ట్ కూడా తప్పు ఉందని వారి వివరణ కూడా తీసుకుంటానని డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ సీతారాం తెలిపారు. తూతూ మంత్ర తనిఖీలతో రెచ్చిపోతున్న ఆసుపత్రి యాజమాన్యాలు జిల్లా ఉన్నతాధికారులు వార్తా పత్రికలు, టీవీ ఛానళ్ళలో వార్తలు వచ్చిన సమయంలో మాత్రమే తనిఖీలు నిర్వహించటం, నిర్వహించే తనిఖీలు సైతం ఆసుపత్రి స్కానింగ్ సెంటర్ నిర్వాహకులకు అనుకూలంగా ఉంటుండటంతో ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైద్యం వికటించి ప్రాణాలు పోయి సెటిల్మెంట్లు జరుగుతున్న విషయం తెలిసినా కూడా జిల్లా ఉన్నతాధికారులు ఆయా ఆసుపత్రి యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోకపోవడంతో ఇది ఒక వ్యాపారంగా మారిందని మేధావులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రిలో ప్రాణాలు పోయిన సంఘటనలు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నా జిల్లా ఉన్నతాధికారులు ఆ ఆసుపత్రులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులకు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు, స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు మధ్య ఏదో జరుగుతుందనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయని ప్రజాస్వామ్యవాదులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తమపై వస్తున్న ఆరోపణలకు దీటైన జవాబు చెప్పాలంటే సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అనుమతులకు విరుద్దంగా ఉన్న ఆసుపత్రిలను సీజ్ చేయటంతో పాటు, వరుసగా మరణాలు సంభవిస్తున్న ఆసుపత్రులు, అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటేనే అధికారులపై నమ్మకం కలుగుతుందంటున్నారు ప్రజలు.

# అత్యంత వైభవంగా ముగిసిన ప్రతిష్ఠామహోత్సవం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని రాయగూడెం గ్రామంలో నాభిశిల బొడ్రాయి పున ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా ముగిసింది. గత నెల 29, 30, 31తేది లలో ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం ముగింపు సందర్భంగా బొడ్రాయికు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాల వద్ద హోమం ను నిర్వహించారు. ప్రతిష్టను తిలకించేందుకు బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ " రెహమాన్, మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ పతానాపు నాగయ్య, గ్రామ పెద్దలు బోయిన వేణు, నంబూరి సత్యనారాయణ, తీగ రమణయ్య, బోయిన నరసింహారావు, వెన్నబోయిన శ్రీను. దేగల రోశయ్య, బోయిన బలరాం, నంబూరు, నరేష్, గొడుగు చంద్రయ్య, తీగ వెంకట్రామయ్యలకు నరసింహారావు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# అంకమ్మ తల్లి దేవాలయానికి రు. లక్ష విరాళం అందజేత



**ప్రజాపక్షం/సుజాతనగర్ః** సుజాతనగర్ మండలంలోని రాఘవపురం గ్రామంలో భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న అంకమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి దొంతుల చిన్ననాగయ్య కుమారుడు దొంతుల నరేష్ కుమార్ లక్ష రూపాయలను దేవాలయ కమిటీ పెద్దలకు అందజేశారు. ఆ దేవాలయ అభివృద్ధిలో భాగంగా దేవాలయ చుట్టుప్రక్కల ఇనుప గ్రిల్స్ తయారు చేపిస్తామని ఆలయ పూజారి జనార్ధన శర్మ తెలిపారు. దొంతుల నరేష్ కుమార్ ఆలయనికి విరాళం ప్రకటించడంతో గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా అహల్యాబాయి హూల్కర్ జయంతి



**ప్రజాపక్షం/ బోనకల్ :** ప్రముఖ ధార్మికవేత్త మాల్యా రాజపురానీ అహల్యాబాయి హూల్కర్ జయంతి సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ మత కార్యకలాపాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాజమాతగా పేరుపొందిన అహల్యాబాయి హూల్కర్ సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు తాళ్ళూరి మౌనిక, నాయకులు మందపల్లి మోహన్‌రావు, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ళూరి సురేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు కాలసాని పరశురాం, మరిడు పరశురాముడు, మరిది రామారావు, సైదేశ్వరరావు, ఆంజనేయులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మహిళా, శిశు, వయో వృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉద్యోగినుల వసతి గృహం ఖమ్మం నందు ప్రవేశాల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వసతి గృహం స్వీయ నిర్వహణ పద్దతిపై నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ప్రవేశం పొందాలనుకునే వారు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయం నందు లేదా ఏదైనా సంస్థ నందు ఉద్యోగం చేస్తున్న మహిళా ఉద్యోగులై ఉండాలని, వయస్సు 18 నుంచి 40 సంవత్సరాలు ఉండాలని, ఆర్ధికంగా వెనకబడిన వారై ఉండాలని తెలిపారు. ఉద్యోగం కొరకు శిక్షణ పొందుతున్న విద్యార్థినిలు కూడా అర్హులేనని తెలిపారు. అర్హులైన వారు పుట్టిన తేదీ ధృవపత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, ఉద్యోగ ధృవీకరణ పత్రం, ఉద్యోగ శిక్షణకు సంబంధించిన పత్రం, శాలరీ సర్టిఫికెట్‌తో ఖమ్మం నగరంలోని పాత డిఆర్‌డిఏ కార్యాలయం పక్కన గల ఉద్యోగినుల వసతి గృహాన్ని సందర్శించాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ 7901017341 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# ఘనంగా తాతా మధు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎంఎల్‌సి, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ పుట్టిన రోజు వేడుకలను బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. శనివారం తాతా మధుసూదన్ పుట్టిన రోజు సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌తో పాటు అమెరికా పర్యటనలో ఉన్న ఎంఎల్‌సి తాతా మధుసూదన్‌కు వీడియోకాల్ ద్వారా నాయకులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలకు అన్ని వేళల అందుబాటులో ఉంటూ అండగా ఉంటున్న ఎంఎల్‌సి తాతా మధుసూదన్ ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల వెంకటరమణ, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, పుల్లయ్య, బి. వీరన్న, వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఇంటూరి శేఖర్, వేముల వీరయ్య, బిచ్చాల తిరుమలరావు, మహ్మద్ రసూల్, సామినేని హరిప్రసాద్, వరప్రసాద్, డోకుపర్తి సుబ్బారావు, శీలంశెట్టి వీరభద్రం, పలు నియోజక వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠామహోత్సవం



**ప్రజాపక్షం/కామేపల్లి:** మండల పరిధిలోని మద్రిగూడెం గ్రామంలో గత మూడు రోజులు నుండి జరుగుతున్న అభయ ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ, నాభిశిల, విగ్రహాల ప్రతిష్ట వేడుకలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు అభయ ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ, నాభిశిల విగ్రహాల ప్రతిష్ట వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామంలోని మహిళలు ఆడబిడ్డలు బంధువులతో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దిరిశాల నరేష్, స్వాతి దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అభయ ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణ దాతలు దిరిశాల నరేష్, స్వాతి దంపతులను గ్రామస్తులు అభినందించారు. వేడుకలలో ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎంఎల్‌ఏ బానోతు హరిప్రియ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** జాతీయ క్షయ నిర్మూలనకు చంద్రుగొండ ఫార్మా స్యూటికల్ కంపెనీ హైదరాబాద్ వారు ఇచ్చిన టిబి న్యూట్రిషన్ కిట్‌లను ఒక్కొక్క పేషెంట్‌కి 6 కిట్‌లను వైద్యాధికారి తనుజా అందించారు. ఈసందర్భంగా చంద్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహార కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. టిబి నోడల్ సూపర్వైజర్ రాఫిల్ హెచ్‌ఎస్ పూర్ణ, హెచ్‌వి బుజ్జమ్మా, టీవీ సూపర్వైజర్, ఆశాలు పాల్గొన్నారు. అదే విధంగా చంద్రుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి తనుజ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధూమ పాణం సేవించడం వలన కలిగే అనర్ధాలు గురించి వివరించారు.

# ఆదివాసీల సంక్షేమానికి పెద్దపీట



**- హక్కుల పరిరక్షణకు కృషి : మంత్రి పొంగులేటి**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** ఆదివాసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని, వారిహక్కుల పరిరక్షణకు కట్టుబడి కృషి చేస్తోందని రెవెన్యూ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని క్రీడ ఆశ్రమ పాఠశాల ఆవరణలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ బునియాడి కార్యకర్తల శిక్షణా తరగతులు శనివారం నాటితో ముగిశాయి. ఈ సందర్భంగా హాజైరన మంత్రి మాట్లాడుతూ ఇందిరా గాంధీ పాలనలో గిరిజనుల అభివృద్ధి కోసం 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పంపిణీ చేశారని చెప్పారు. ఈ భూములను ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు స్వాదీనం చేసుకున్నారని ఆరోపించారు. భూభారతి చట్టం ద్వారా ఆ భూములను సర్వే చేసి తిరిగి గిరిజనులకు స్వాదీనం చేస్తామన్నారు. గిరిజన వర్గాల సంక్షేమానికి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నూతన విధానాలతో పలు రకాల పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. ప్రభుత్వం ప్రజల భూములను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ధరణి స్థానంలో భూభారతిని అమలు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమన్నారు. గిరిజన ప్రజల హక్కులపై నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ గిరిజన బిడ్డ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముందుగా ఏఐసిసి సభ్యులు, రాష్ట్రవ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నాటరాజన్‌తో కలిసి మంత్రి, ఎంపిలు,ఎంఎల్‌ఏలు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు శ్రమదానం చేశారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు




**ప్రజాపక్షం/పినపాకః** వ్యాపారస్తులు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని తనిఖీలలో నకిలీ విత్తనాలు లభిస్తే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని ఏడూల్ల బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. నకిలీ విత్తనాల అమ్మతే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో డి.ఎస్.పి, సీఐ ఆదేశాలతో అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వరరావుతో కలిసి శనివారం మండలంలో తనిఖీలు చేపట్టారు. ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాలను పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు సంయుక్త తనిఖీలు నిర్వహించారు. విత్తనాల స్టాక్, రిజిస్టర్ లను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని విత్తనాలు అధిక దిగుబడులు వస్తాయని పురుగుమందుల వాడకం తక్కువగా ఉంటుందని గ్రామాలలో ఏజెంట్లుగా పెట్టుకొని ఆ విత్తనాలను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. నకిలీ విత్తనాల విక్రయాలపై నిఘా ఉంచుతామని, తనిఖీలు చేసి పట్టుపడితే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. నకిలీ విత్తనాలు అమ్మవద్దని ప్రభుత్వం నిషేధించిన పురుగుమందులను విక్రయిస్తే తగిన చర్యలు తీసుకుం టామని తెలిపారు. దుకాణాలలో ఉన్న నిల్వలు రిజిస్టర్లలో నమోదు వివరాలను తనిఖీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కిన్నెరసానిలో మంత్రి పొంగులేటి శ్రమదానం





**- మొక్కను నాటిన మీనాక్షీ నటరాజన్**

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** కిన్నెరసాని గిరిజన బాలుర వసతి గృహంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను ఆయనతో కలిసి ఎంపిలు రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరామ్ నాయక్, ఎంఎల్‌ఏలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, డోర్నకల్ ఎంఎల్ఏ బాణోత్ రామచందర్, ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారం ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లు తొలగించారు. అనంతరం మంత్రితో కలిసి మినాక్షీనటరాజన్ పాఠశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు జైబాపూ, జై భీమ్, జై సమ్విధాన్ కార్యక్రమాన్ని ఒక గ్రామం నుండి మరో గ్రామానికి, ఒక పట్టణం నుండి మరో పట్టణానికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో గత రోజులను జ్ఞాపకం చేసుకుంటూ పెద్ద ఎత్తున బాపూజీ, జై భీం ఆశయాలను నెరవేర్చేందుకు ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. మారుమూలగిరిజన ప్రాంతమైన కిన్నెరసాని బాలురు గిరిజన ఆశ్రమ పాఠశాల్లో ఈ ప్రాంతంలో ఉండే ప్రజాప్రతినిధులంతా కలిసి శ్రమదానం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఏన్కూర్ మండలం తిమ్మరావుపేట గ్రామంలో గల ఓం ఆదిత్య గాయత్రి స్కూల్‌లో శిక్షణ పొంది నవోదయ, సైనిక్, ఏకలవ్య మోడల్ స్కూల్ గురుకులలలో సీట్లు సాధించిన విద్యార్థులకు సింగరేణి మాజీ ఎంపీపీ శకుంతల, మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్ దంపతుల సమక్షంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసి సీట్లు పొందిన విద్యార్థులకు ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా బహుమతులు అందజేశారు. శనివారం సింగరేణి మండలం చీమలపాడు, పాటిమీద గుంపు, చింతలగుండా, నానునాగర్ తండా గ్రామాల నుండి విద్యార్థులు ఓం ఆదిత్య గాయత్రి స్కూల్‌లో శిక్షణ పొంది సీట్లు పొందిన 30 మంది విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి అవార్డ్సని మాజీ ఎంపీపీ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ దాసరి రమేష్ దంపతులు సమాజానికి చేస్తున్న సేవలు ఎల్లప్పుడూ గర్వించదగినవి అని విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకొని భవిష్యత్ మంచి ఉద్యోగం సాధించాలని కిషోర్ యొక్క కూతురు కూడా ఓం ఆదిత్య గాయత్రి స్కూల్‌లో శిక్షణ పొంది ఏకలవ్య మోడల్ స్కూల్‌లో చదువుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ దాసరి రమేష్, ఉపాధ్యాయులు ప్రసాద్, హుస్సేన్ భీ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల పోరాట ఫలాలే సంక్షేమ పథకాలు



**ప్రజాపక్షం/చింతకాని :** దేశంలో జరిగిన అభివృద్ధి , సంక్షేమ ఫథకాలు కమ్యూనిస్టుల పోరాట ఫలాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం చింతకాని మండలం సీపీఐ నాగిలిగొండ శాఖా మహాసభ కొమ్ము ఫిలిప్, పంది పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. సీనియర్ నాయకులు తుంగ ఆనందం పతాకావిష్కరణ చేశారు. ఈ సభలో జమ్ముల మాట్లాడుతూ ధిక్కార స్వరాలు, ప్రశ్నించే శక్తులు మాత్రమే సమాజాన్ని మార్చగలవన్నారు. నేటి మోడీ పాలనలో నియంతృత్వం మతోన్మాదం హెచ్చుమీరిందన్నారు. రానున్న స్థానిక ఎన్నికలకు సిద్ధంకావాలన్నారు. అనంతరం 19 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా చాట్ల రమేష్, సహాయ కార్యర్శులుగా దమ్మాలపాటి రవీందర్, పంది ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జున్ రావు, రైతు సంఘః మండల కార్యదర్శి పదిమల వెంకటనర్సయ్య , మాజీ ఎంపీటీసీ అరికొట్ల భారతమ్మ, కోపెల విజయ్, చాట్ల రమేష్, దమ్మిలపాటి శ్రీనివాస్, వేపూరి నర్సయ్య, చాట్ల బాబు, అద్దంకి ఏలియా, పంది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లైసెన్స్ దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనండి



**ప్రజాపక్షం/చింతకాని :** ప్రభుత్వ అనుమతి పొందిన దుకాణాల్లో మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని చింతకాని తహసీల్దార్ కూరపాటి అనంతరాజు పేర్కొన్నారు. శనివారం చింతకాని సహకార సంఘం ఆధ్వర్యంలో సొసైటీ రైతులకు వరి, జీలుగు విత్తనాల అమ్మకం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అనంతరాజు మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు. సహకార సంఘః అధ్యక్షులు కొండపల్లి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో రైతులందరికీ సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. రైతులకు కావల్సిన విత్తనాలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరక్టర్ కొప్పుల గోవిందరావు, ఏవో మానస, ఉపాధ్యక్షులు మాదినేని రవి, డైరక్టర్లు కె మనోహర్ బాబు, టీ కోటేశ్వరరావు, సంఘ సీఈవో మారగాని శ్రీనివాసరావు, సిబ్బంది , రైతులు పాల్గొన్నారు.

# ముగిసిన మహిళా మత్స్యకారుల శిక్షణా తరగతులు




**ప్రజాపక్షం/కూసుమంచి :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి ఆర్థిక సహకారం తో తెలంగాణ మత్స్య కార మహిళలకు జరుగుతున్న విలువ ఆధారిత మత్స్య ఉత్పత్తులు, చేప మరియు రొయ్యల పచ్చడి తయారీ విధానము అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం, నిజామాబాద్, జగిత్యాల, సూర్యాపేట, హైదరాబాద్, వికారాబాద్ మరియు ఖమ్మం జిల్లాల (06 జిల్లాలు) నుంచి 30 మంది మత్స్య కార మహిళలు హాజరైనారు. శనివారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫసర్ టి.నీరజ అసోసియేట్ డీన్, కాలేజ్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ, నర్సాపురం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మాట్లాడుతూ, ఈ చేపల విలువ ఆధారిత ఉత్పత్తులకు ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా డిమాండ్ ఉందని కావున మన తెలంగాణ మత్స్యకార మహిళలందరూ ఇక్కడ నేర్చుకున్న ప్రతి ఒక్క అంశాన్ని ఆచరణలో పెట్టి ఈ రంగంలో వ్యాపార మహిళలుగా ముందుకు సాగాలని కోరారు. అదే విధంగా చేపలు మరియు రొయ్యల పచ్చళ్ళ తయారీలో ఉపయోగించే వివిధ రకాల ముడి పదార్థాలను గురించి వివరిస్తూ క్షేత్రస్థాయిలో మత్స్యకార మహిళల చేత నెల్లూరు చేపల పులుసు, చేపల ఫ్రై మొదలగు విలువ ఆధారిత ఉత్పత్తులను వారి స్వహస్తాలతో తయారు చేయించి చూపారు. డాక్టర్ ఎం. శ్యాంప్రసాద్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్, మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, ఖమ్మం జిల్లా మాట్లాడుతూ, ఈ బ్యాచ్ తో కలిపి దాదాపుగా 4000 మంది మత్స్యకారులు మరియు మత్స్యకార మహిళలకు మా మత్స్య పరిశోధన స్థానంలో వివిధ అంశాలపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇలాంటి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారుచేసి మీరు కూడా మీ భవిష్యత్తులో ముందుకెళ్లాలని తెలియజేశారు. బి.రవీందర్, మత్స్య శాస్త్రవేత్త మత్స్య పరిశోధన స్థానం పాలేరులో గల చేపల విత్తన ఉత్పత్తి కేంద్రం, సమీకృత కోళ్ళ చేపల పెంపకం, బయోఫ్లాక్ టెక్నాలజీ, వరి మరియు చేపల పెంపకం, ఆక్వా ఫోనిక్స్ మరియు రంగు చేపల ఉత్పత్తి గురించి తెలంగాణ మత్స్యకార మహిళలకు క్షేత్రస్థాయిలో క్లుప్తంగా వివరించా రు. చివరిగా ప్రశంస పత్రాలను తెలంగాణ మత్స్యకార మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిగ నాగరాజు, టి.భార్గవి, కే.అరుణ్ (యంగ్ ప్రొఫషనల్స్ II) మొదలగువారు పాల్గొన్నారు.

# మన పిల్లలను మన ఊరి బడిలో చేర్పిద్దాం



**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు పిలుపునిచ్చారు. శునివారం ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టిఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతా అన్నపురెడ్డిపల్లి మండలంలోని తదితర గ్రామాలలో నిర్వహిచారు. ఈసందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార జాతాలో జిల్లా కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్లు, ఎం వెంకటేశ్వర్లు, గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి బి ఈరు, అధ్యక్షులు శ్రీను, మంగీలాల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.